## 8న డీడీవోలకు అవగాహన సదస్సు

మెదక్, జనవరి 5 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులకు ఆదాయ పన్నుశాఖ అధ్వర్యంలో ఈ నెల 8న మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో తెలిపారు. అవగాహన సదస్సుకు డీడీవోలతోపాటు, ట్రెజరరీ, ఆడిట్ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఆదాయపన్ను నిబంధనలు, ఇతర విషయాలను నిపుణులు వివరిస్తారని తెలిపారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**★ జిల్లా ఇంటర్ నోడల్ అధికారి సత్యనారాయణ**

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 5 : వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందుకెళ్లాలని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి సత్యనారాయణ సూచించారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో స్టడీ అవర్స్‌ను ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మెరుగైన ఫలితాలను సాధించే చర్యలు తీసుకోవాలన్నారు. అధ్యాపకులు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల్లో నైపుణ్యత పెంచాలని, పరీక్షలు నిర్వహిస్తు ఉత్తమ ఫలితాలు వచ్చేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు.

## ఎమ్మెల్యేకు న్యాయవాదుల సన్మానం

మెదక్ అర్బన్, జనవరి 5 : జిల్లా కోర్టు సముదాయంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జెన్నారెడ్డి, డీఎడీఎస్ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ అధ్వర్యంలో ఎమ్మెల్యే రోహిత్‌రావును న్యాయవాదులు సన్మానించి, తయ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. న్యాయవాదుల సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తానని, మెదక్‌ను మరింత అభివృద్ధి చెందడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ శ్రీపతిరావు, డీఎడీఎల్ఎస్ సెక్రటరీ శోభన్‌గౌడ్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బా లయ్య, న్యాయవాదులు పోచయ్య, ప్రతాప్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, రాఘవులు, కరుణాకర్, వినోద్‌కుమార్, శ్రీవాత్సవ్, జీవన్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, రవిగౌడ్, రవీందర్, కిరణ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 239 జీవోను రద్దు చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 5 : 239 జీవోను రద్దు చేయాలని శుక్రవారం కలెక్టర్ రాజర్షిషాకు తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రియాజొద్దీన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. 239 జీవోతో మండలస్థాయి ఉర్దూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో సంక్షేమ పథకాలు అందవన్నారు. ఆయన వెంట ఉర్దూ జర్నలిస్టులు ఇంతియాజుద్దీన్, మహమ్మద్ యూసుఫ్ అలీ, సయ్యద్ సబ్దర్, మహమ్మద్ అప్సర్ తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ సిబ్బంది వనభోజనాలు

నర్సాపూర్, జనవరి 5: ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాలతో పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద సిబ్బంది, ఉద్యోగులు శుక్రవారం వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఆర్ఎం దైవాదినం మాట్లాడుతూ కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని వనభోజనాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో డిపో ఇన్‌చార్జి లక్ష్మణ్, సిబ్బంది వెంకట్‌గౌడ్, శ్రీనివాస్, నాగమణి, ఆశ్వక్, అహ్మద్, శివకుమార్, నర్సింహులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య భవన్‌లో ముగ్గుల పోటీలు

రామాయంపేట, జనవరి 5 : పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో మహిళలకు శుక్రవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల, పట్టణాధ్యక్షులు సత్యం, మల్లేశం, నేతలు ఎనిశెట్టి అశోక్, గుండు సత్యనారాయణ, మహిళా ప్రతినిధులు ఎనిశెట్టి శ్రీవాణి, బొమ్మెర్ల లావణ్య తదితరులు ఉన్నారు.

## ప్రెస్‌క్లబ్ టేక్మాల్ మండల కమిటీ ఎన్నిక

టేక్మాల్, జనవరి 5: ప్రెస్‌క్లబ్ మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాదయ్య, గౌరవాధ్యక్షుడిగా ఆనంద్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా కృష్ణను ఎన్నుకున్నారు.

## 'అభయహస్తం' ఫారం అందజేత

నర్సాపూర్, జనవరి 5 : 'భార్యతో వస్తేనే దరఖాస్తు ఇస్తాం' అనే శీర్షికతో శుక్రవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు సదరు వ్యక్తికి అభయ హస్తం దరఖాస్తు ఫారాన్ని అందజేశారు. నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన అబ్బుగారి పోచయ్య ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అధికారులను సంప్రదించగా, నిరాకరించారు. దీనిపై నమస్తే తెలంగాణ దినపత్రికలో శుక్రవారం వార్త ప్రచురితమైంది. గమనించిన అధికారులు అబ్బుగారి పోచయ్యను గ్రామపంచాయతీ వద్దకు రావాలని కబురు పంపగా, తను అందుబాటులో లేనని చెప్పడంతో అతడి తల్లికి దరఖాస్తు ఫారాన్ని అందజేశారు. దరఖాస్తు ఫారం అందడంతో పోచయ్య 'నమస్తే తెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపారు.



నర్సాపూర్ : మాడాపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ జ్యోతీసురేశ్‌నాయక్



పెద్దశంకరంపేటలో మాట్లాడుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

# అర్హులందరికీ 'గ్యారెంటీ'

- ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి
- పెద్దశంకరంపేటలో 'ప్రజా పాలన'
- జిల్లాలో జోరుగా దరఖాస్తుల స్వీకరణ
- నేడే ముగియనున్న 'ప్రజాపాలన' సభలు

పెద్దశంకరంపేట/ మెదక్ మున్సిపాలిటీ/ చిన్నశంకరంపేట/ నర్సాపూర్/ చేగుంట, జనవరి 5 : అర్హులందరికీ రాజకీయాలకతీతంగా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. పెద్దశంకరంపేట పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలనలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తున్నదన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికే ప్రజాపాలన నిర్వహిస్తున్నామని, అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ వీణాసుభాశ్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మధు, నాయకులు సురేందర్‌రెడ్డి, సంతోష్‌కుమార్, రాజేందర్‌గౌడ్, జనార్దన్, సంగమేశ్వర్, పండరి, గంగారెడ్డి పాల్గొన్నారు.

**అందరికీ పథకాలు : మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్**

మెదక్ పట్టణ ప్రజలు ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చంద్రపాల్ సూచించారు. జిల్లా కేంద్రంలోని 25, 26, 27, 28వ వార్డుల్లో ప్రజాపాలనను ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆరు గ్యారెంటీలు అందుతాయని, ఈ నెల 6లోగా దరఖాస్తులు అందజేయాలని సూచించారు. చైర్మన్ వెంట మున్సిపల్ కమిషనర్ జానకీరామ్‌సాగర్, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, యశోధాకృష్ణాగౌడ్, శేఖమ్మ, మమత, బీఆర్ఎస్ నేతలు కృష్ణాగౌడ్, ఉమర్ పాల్గొన్నారు.

**కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ**

చిన్నశంకరంపేట మండలంలోని చందాపూర్, జంగరాయి, అంబాజిపేట, జంగరాయి తండాల్లో అధికారులు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఇంటింటికీ పథకాలు : ఎంపీపీ జ్యోతీసురేశ్‌నాయక్**

నర్సాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ ప్రజాపాలనలో భాగంగా సంక్షేమ పథకాలు అందిస్తామని ఎంపీపీ జ్యోతీసురేశ్‌నాయక్ తెలిపారు. నర్సాపూర్ మండలం మాడాపూర్, మూసాపేట్, మహమ్మదాబాద్, ఎల్లారెడ్డిగూడతండాలో ప్రజాపాలన నిర్వహించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, బ్లాక్ అధ్యక్షుడు రిజ్వాన్, మండల అధ్యక్షుడు మల్లేశ్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్తా, తహసీల్దార్ కమలాద్రి పాల్గొన్నారు.

**ప్రజాపాలనతో సత్వర పరిష్కారం**

ప్రజాపాలనతో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రామాయంపేట ఎంపీడీవో ఉమాదేవి, తహసీల్దార్ రజినీకుమారి, కౌన్సిలర్ యాదగిరి అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్‌పీ స్వాతి, అంగన్‌వాడీ టీచర్ రాణి ఉన్నారు.

**దరఖాస్తు చేసుకోవాలి : డిప్యూటీ తహసీల్దార్ స్వప్న**

చేగుంట మండలం చందాయిపేట, చిన్నశివునూర్, కర్నాల్‌పల్లి గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు. అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ స్వప్న సూచించారు. కార్యక్రమాల్లో ఆర్ఐ నర్సింగ్‌యాదవ్, ఏవో హరిప్రసాద్, ఏపీఎం లక్ష్మీనర్సమ్మ, ఏఈలు మమత, వెంకటేశ్, సర్పంచ్‌లు సంతోష్‌రెడ్డి, స్వర్ణలత, అశోక్, ఎంపీటీసీ శ్రీను, ఉప సర్పంచ్ సంతోష్‌కుమార్, ఎంపీవో హనుమంత్‌రావు, కార్యదర్శులు జగదీశ్, కృష్ణ, ఏఈవో అశోక్‌రెడ్డి ఉన్నారు.



మెదక్ మున్సిపాలిటీ : 26వ వార్డులో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

# ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు

పెద్దశంకరంపేట/ కొల్చారం/ శివ్వంపేట/ వెల్దుర్తి/ చిలిపిచెడ్/ రామాయంపేట, జనవరి 5 : పెద్దశంకరంపేట మండలం చీలపల్లిలో శుక్రవారం ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలతోపాటు భవ్య రామమందిర నిర్మాణం నమూనా చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో బాధ్యులు సీతారామరావు, రవివర్మ, సతీష్‌గౌడ్, వీరప్ప ఉన్నారు.

కొల్చారం మండలంలోని పలు గ్రామాల్లో అయోధ్యరాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. వెంకటాపూర్, తుక్కాపూర్‌లో గ్రామస్తులు శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నెల్లి కిష్టయ్య, వార్డు సభ్యులు శ్రీశైలం, రవీందర్, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, అంబాజీరావు తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట మండలం గూడురు గ్రామంలో సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతలు యాదాగౌడ్, బేగరి నర్సయ్య, శంకర్, కుమ్మరి కిష్టయ్య, కొత్తగొల్ల రాములు, ఆంజనేయులు, కుమ్మరి భాస్కర్ పాల్గొన్నారు.

వెల్దుర్తి మండలకేంద్రంలో రాములవారి అక్షింతలను భజరంగ్ దళ్ మండలాధ్యక్షుడు చంద్రకాంత్, వీహెచ్‌పీ నాయకులు పోచయ్య, వెంకటేశం, రమేష్‌గుప్తా ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతలు సంజీవ్‌గౌడ్, తిరుపతిరెడ్డి, రమేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

చిలిపిచెడ్ మండలంలోని అజ్జమర్రిలో ఊరేగింపు నిర్వహించారు. శోభాయాత్రలో సర్పంచ్ పరశురాంరెడ్డి, మాజీ సర్పంచ్ నగేశ్, నాయకులు వీరాస్వామి, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

రామాయంపేట పట్టణలోని దత్తాత్రేయ, రామాలయంలో అర్చకుడు కూర్మాచలం శ్రీనివాస్‌చారి అయోధ్యరాముడి అక్షింతలకు పూజలు చేశారు. అనంతరం మహిళలు ఊరేగింపు నిర్వహించారు.



పెద్దశంకరంపేట : చీలపల్లిలో అక్షింతలు పంపిణీ చేస్తున్న బాధ్యులు



రామాయంపేటలో అయోధ్య రామయ్య అక్షింతలతో మహిళలు

# ముస్లాపూర్ గ్రామంలో ఎనిమిది ఇండ్లలో చోరీ

అల్లాదుర్గం, జనవరి 5 : మండలంలోని ముస్లాపూర్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. 8 ఇండ్ల తాళాలు పగులగొట్టి నగదు, బంగారు, వెండి ఆభరణాలను అపహరించారు. ముస్లాపూర్‌లో నాయకుని రామకిష్టయ్య ఇంటిలో రూ.20వేల నగదు దోచుకెళ్లారు. బండారు మార్త, కుంట్ల భాస్కర్, కోట లక్ష్మణ్, గొల్ల మహేశ్, బీరప్ప మొత్తం 8 ఇండ్లలో దొంగలు చోరీ చేసినట్లు గ్రామస్తులు వివరించారు. పోలీసులు గ్రామానికి చేరుకుని, బాధితుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేపట్టారు.



**పాస్ బుక్ పోయినది**

తేది: 05-01-2024 PACS రామాయంపేట DCCB రామాయంపేట బ్రాంచి వారు తెలియజేయునది ఏమనగా శ్రీ ఆకుల మహేందర్ తండ్రి భూమయ్య గ్రామం చల్మెడ మండలం నిజాంపేట జిల్లా మెదక్ ఈ దిగువ తెలిపిన సర్వే నంబర్ తనఖా ఉంచుకొని టైటిల్ బుక్ నెంబర్ T 08110020539 పెట్టుకొని దీర్ఘకాలిక ఋణం మంజూరి చేయగలరని కోరుచున్నాడు మరియు టైటిల్ బుక్ T 08110020539 పోయినందున అని తెలియపర్చినాడు. కనుక ఎవరికైనా అభ్యంతరం ఉంటే 15 రోజులలో తెలియజేయ గలరని కోరుతున్నాము.

| Title బుక్ నెంబర్ | Sy.No. | Extent |
|---|---|---|
| T08110020539 | 969/ఈ/2 | 0.0950 |
| | 969/ఆ/1 | 1-18 |
| | 970/ఇ | 0-24 |
| | 1096/ఆ | 0-24 |

సం/- హెచ్. భాస్కర్
అడ్వకేట్ నోటరీ
ఇంటి నం. 1-12-1/C,
సాయిబాబా గుడి దగ్గర
మెదక్-502110

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: AT SANGAREDDY**
**I.P. No. 9 of 2023**

Between:
Golla Narender ... Petitioner
AND
TATA Capital Financial Services Pvt. Ltd and others
... Respondents

To,
Gaddamedi Srilatha, D/o. Late Narsimlu,
Aged : 35 years, Occ: Govt.Employee,
R/o. H.No.9-77/4, Vidya Nagar Colony,
Sangareddy Town & District-502001.
(Respondent No.6)

**NOTICE**

Take notice that, the petitioner filed the Insolvency Petition against you and 5 others and the same is stands posted to 14-02-2024 at 10.30 a.m., for your appearance before the Hon'ble Senior Civil Judge at Sangareddy, hence you are hereby directed to appear either in person or through an advocate. In default of your appearance on that day the matter will be decided on merits.

**// BY ORDER OF THE COURT //**
Sd/- **M.Sudhakar**
Advocate, Sangareddy.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
**NT-319407-All**

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.